MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 173 | బుధవారం 28 అక్టోబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-




# తుపాన్ బీభత్సం.. ఏడుగురి మృతి

## పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు

## యానాం వద్ద తీరం దాటిన తుపాన్

**(అంకుశం, అమరావతి, అక్టోబర్ 28):**

అర్నబ్ తుపాను కారణంగా ఏపీలోని పలు జిల్లాలు అతలాకుతలం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లడంతో ఉత్తరాంధ్ర, కోస్తాలోని పలు జిల్లాల్లోని చెరువులు, ప్రాజెక్టులు నిండి నీటితో తొనికసలాడుతున్నాయి. అతి తీవ్ర తుపాను బుధవారం తెల్లవారుజామున నరసాపురం సమీపంలో (యానాంకు నైరుతి దిశలో) తీరం దాటింది. తుపాను తీవ్ర తుపానుగా బలహీనపడింది. గంటకు 125--135 కి.మీ. వేగంతో గాలులు వీచాయి. దీని ప్రభావంతో కోస్తా జిల్లాల్లో అతలాకుతలం నెలకొంది. జనజీవనం స్తంభించింది. వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. రవాణా వ్యవస్థ పూర్తిగా దెబ్బతినింది. కాకినాడ, కోనసీమ, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, ఏలూరు, కృష్ణా తదితర జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. అనకాపల్లి జిల్లా కన్నూరిపాలెంలో 261.5 మి.మీ., విజయనగరం జిల్లాలో 259 మి.మీ.కు పైగా, విశాఖలో - మిగతా 2లో

# ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రీ షెడ్యూల్

## -- 5న పోలింగ్, 7న కౌంటింగ్

**(అంకుశం, అమరావతి, అక్టోబర్ 28):**

మండల ప్రజా పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూయెన్సీలు (ఎంపీటీసీలు), జిల్లా ప్రజా పరిషత్ టెరిటోరియల్ కాన్‌స్టిట్యూయెన్సీల (జడ్పీటీసీలు) పోలింగ్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషన్ రీ షెడ్యూల్ చేసింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా బుధవారం వెల్లడించిన వివరాల మేరకు.. ఎన్నికలను నవంబర్ 3 నుంచి 5వ తేదీకి వాయిదా వేసినట్లు వెల్లడించారు. రీపోల్ అవసరమైతే 6న, ఓట్ల లెక్కింపు, 7న కౌంటింగ్ నిర్వహించి అదే రోజుల ఫలితాలు వెల్లడిస్తామని తెలిపారు.

**రీ షెడ్యూల్ ఎందుకంటే..**

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 19న ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. అందులో పోలింగ్ నవంబర్ 3న, రీపోల్ 4న, కౌంటింగ్ 5న నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 27 సాయంత్రం 3 గంటల తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రచురించారు. ఒకే అభ్యర్థి పోటీలో ఉన్న చోట ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కూడా ప్రకటించారు. పట్టణ స్థానిక సంస్థల ( మున్సిపల్) ఎన్నికల షెడ్యూల్‌ను సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అక్టోబర్ 22న సవరించారు. ఆ సవరణ ప్రకారం యూఎల్‌బీల పోలింగ్ నవంబర్ 1న, రీపోల్ 2న, కౌంటింగ్ 3న నిర్వహించనున్నారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ పోలింగ్ నవంబర్ 3న జరగాల్సి రావడంతో బందోబస్తు, పోలింగ్ సిబ్బంది కొరత ఏర్పడే అవకాశ ఉందని భావించి తప్పని పరిస్థితుల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలను రీ షెడ్యూల్ చేశారు.

# చంద్రబాబు రాజకీయ జీవితానికి మాయని మచ్చ.

**అధికార పార్టీ, పోలీసులు, ఎన్నికల సంఘం కుమ్మక్కును తీవ్రంగా ఖండిస్తున్నాం.**

**సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ.**

**అంకుశం న్యూస్ విజయవాడ అక్టోబర్ 28**

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల అరాచకాలు చంద్రబాబు 40 ఏళ్ల రాజకీయ జీవితానికి మాయని మచ్చ అని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో అధికార పార్టీ, పోలీసులు, ఎన్నికల సంఘం కుమ్మక్కై అరాచకాలకు దురాగతాలకు పాల్పడటాన్ని - మిగతా 2లో

# తుఫాను నష్టంపై అంచనాకు కేంద్ర బృందాలను పంపండి

## -- కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, అక్టోబర్ 28):**

భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో 70,900 హెక్టార్లలో వరి పంట నీట మునిగినట్లు సీఎం చంద్రబాబు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు బుధవారం లేఖ రాశారు. ప్రాథమిక సమాచారం మేరకు మరో 10,450 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లిందని తెలిపారు. ముఖ్యంగా కోనసీమ, కాకినాడ, తూర్పు, పశ్చిమ గోదావరి, అనకాపల్లి, కృష్ణా జిల్లాల్లో తుపాను ప్రభావం అధికంగా ఉన్నట్లు లేఖలో పేర్కొన్నారు. లేఖలో పేర్కొన్న అంశాలు ఇంకా ఏమున్నాయంటే.. తఫాను తీవ్రత కారణంగా రాష్ట్రంలో పంటలు, ఇళ్లు, రహదారులు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయి. త్వరితగతిన తుఫాను నష్టంపై అంచనాకు కేంద్ర బృందాలను పంపండి. తుఫాను సహాయక చర్యల్లో 14 జిల్లాల్లో 16 ఎన్డీఆర్ఎఫ్, 11 ఎస్డీఆర్ఎఫ్ బృందాలను నియమించాం. ప్రాథమిక అంచనా ప్రకారం 180 ఇళ్లు దెబ్బ తిన్నాయి. తీర ప్రాంతాల్లో చాలా చోట్ల రహదారులు ధ్వంసం అయ్యాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. విద్యుత్ పునరుద్ధరణ పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన చేపట్టాం. అత్యవసర పరిస్థితులను ఎదుర్కోనేలా కంట్రోల్ రూమ్‌లు, రాష్ట్ర అత్యవసర ఆపరేషన్స్ కేంద్రం నిరంతరం పని చేసేలా చర్యలు తీసుకున్నాం. తుఫాను నష్టంపై సమగ్ర అంచనా అనంతరం కేంద్రానికి నివేదిక సమర్పిస్తాము. నష్టాన్ని అంచనా వేసేందుకు వీలైనంత త్వరగా కేంద్ర బృందాన్ని పంపాలని కేంద్ర మంత్రి అమిత్‌షాను సీఎం చంద్రబాబు కోరారు. ఈ విషయమై సీఎం చంద్రబాబు కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో ఫోన్‌లోనూ మాట్లాడారు.

# మచ్చా దత్త రెడ్డి సెంచరీ మిస్

## హైదరాబాద్ జట్టుపై అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన

## 5 సిక్సర్లు 6 ఫోర్లతో 86 పరుగులు సాధించారు

## హైదరాబాదులో జరుగుతున్న సీనియర్స్ ఎమర్జింగ్ ప్రీమియర్ లీగ్ పోటీలలో

**అంకుశం న్యూస్ హైదరాబాద్ అక్టోబర్ 28**

తెలంగాణ రాజధాని హైదరాబాదు లో ఆంధ్ర హైదరాబాద్ జట్ల మధ్య జరుగుతున్న సీనియర్స్ ఎమర్జింగ్ ప్రీమియర్ లీగ్ దేస్ క్రికెట్ మ్యాచ్ లో ఆంధ్ర సీనియర్స్ ఏ జట్టుకు ఎంపికైన అనంతపురం జిల్లాకు చెందిన రంజీ క్రికెటర్ మచ్చా దత్త రెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రదర్శనతో సీనియర్ జట్టులో ఆకట్టుకున్నారు హైదరాబాద్ తో పబ్లిక్ స్కూల్ నందు జరుగుతున్న మ్యాచ్లో బుధవారం ఈరోజు అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన చేసి సెంచరీ మిస్ చేసుకున్నారు 89 బంతుల్లో 86 పరుగులు చేశారు అందులో 6 ఫోర్లు 5 సిక్సర్లు కొట్టారు అర్ధ సెంచరీ సాధించారు మచ్చా దత్త రెడ్డి అద్భుత బ్యాటింగ్ ప్రతిభతో గ్రౌండ్ నలుమూలల సిక్సర్లు ఫోర్లు తో ఆకట్టుకున్నారు ఆంధ్ర సీనియర్స్ ఏ జట్టు 2 వికెట్లు కోల్పోయి 290 పరుగులు లంచ్ సమయానికి స్కోర్ సాధించింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర సీనియర్స్ ఏ జట్టు హైదరాబాద్ సీనియర్స్ - మిగతా 2లో

అంకుశం
సాయంకాలం దినపత్రిక
బుధవారం 28 అక్టోబర్ 2026

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యం

**విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని విస్తృత పర్యటనలు**

**పశ్చిమ నియోజకవర్గంలోని 43, 56, 57, 58వ డివిజన్ల నాయకులతో ప్రత్యేక సమావేశం**

**అంకుశం న్యూస్ విజయవాడ అక్టోబర్ 28** విజయవాడ నగరంలో కార్పొరేషన్ పరిధిలో అన్ని స్థానాలు కూటమిని గెలిపించుకునేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) విస్తృత పర్యటనలు, సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని 43, 56, 57, 58వ డివిజన్ల నాయకులతో ఎంపీ చిన్ని ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయా డివిజన్లలో ఎన్నికల ప్రచార సరళి, స్థానికంగా ఉన్న సమస్యలు, ప్రజల అవసరాలపై నాయకులు, కార్పొరేటర్ అభ్యర్థులతో చర్చించారు. ఎన్నికల్లో ప్రజల మద్దతు పొందేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**ప్రజా సమస్యల పరిష్కారమే ప్రాధాన్యత**

వార్డుల్లో నెలకొన్న ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీ కేశినేని చిన్ని కార్పొరేటర్ అభ్యర్థులకు సూచించారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చే సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికలు ముగిసిన వెంటనే స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి అవసరాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

**కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఐక్యంగా పనిచేయాలి**

కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఎంపీ చిన్ని పిలుపునిచ్చారు. కూటమిలో ఏ పార్టీకి చెందిన అభ్యర్థి విజయం సాధించినా, ఆ విజయం కూటమి విజయంగానే భావించాలని సూచించారు. పార్టీల మధ్య సమన్వయం, నాయకుల మధ్య ఐక్యత, కార్యకర్తల సమష్టి కృషి కూటమి విజయానికి కీలకమని పేర్కొన్నారు. ప్రతి డివిజన్‌లో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని కోరారు.

**43వ డివిజన్ ప్రజల సమస్యలపై ఎంపీ చిన్ని హామీ**

43వ డివిజన్ పరిధిలోని వీఎంసీ కాలనీ ప్రజలు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఎంపీ కేశినేని చిన్ని దృష్టికి తీసుకువచ్చారు. అలాగే రాజీవ్ శర్మ నగర్, కేఎల్ నగర్, అంబేద్కర్ నగర్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు.

ఈ సమస్యలపై స్పందించిన ఎంపీ కేశినేని చిన్ని, ప్రజల విజ్ఞప్తులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, సంబంధిత అధికారులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకునేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం, స్థానిక ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బుద్ధా వెంకన్న, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, ఆకుల రాఘవేంద్రరావు, గుర్రం కనకదుర్గ, గుర్రం కొండ, అశోక్, కొట్టేటి రమణ, బొడ్డు నాగలక్ష్మి, అన్నం సాయి సునీత,ఆయా డివిజన్ల నాయకులు, కూటమి పార్టీల ప్రతినిధులు, కార్పొరేటర్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

### నేమకల్లులో ఆంజనేయస్వామిని దర్శించుకున్న జనసేన జెడ్పీటీసీ అభ్యర్థి అలివేలు శ్రీనివాసులు

## పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికలు, స్థానిక సమస్యలపై చర్చ

**బొమ్మనహల్, అక్టోబర్ 28 (అంకుశం న్యూస్ ):** బొమ్మనహల్ మండలం నేమకల్లు గ్రామంలో జనసేన పార్టీ జెడ్పీటీసీ అభ్యర్థి అలివేలు శ్రీనివాసులు బుధవారం ఉదయం 11 గంటలకు పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. రాబోయే ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణ, గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. స్థానిక పరిస్థితులు, ఎన్నికల సమయంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నాయకులు, కార్యకర్తలతో అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు శివరాజ్, సికిందర్, శివపుత్ర, సుధా, శివ, గోపాల్, ఆనంద్, శివారెడ్డి, రమేష్, హనుమంతరెడ్డి, రాజు, దాదాతో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. ఽ

## చంద్రబాబు రాజకీయ జీవితానికి మాయని మచ్చ.

-మొదటిపేజీ తరువాయి

తీవ్రంగా ఖండించారు.

ఈ మేరకు రామకృష్ణ నేడు ఢిల్లీలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సర్ ప్రక్రియను రద్దు చేయాలని, సిఈసి జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ఢిల్లీలో నిన్న మానవహారం జరిగింది. అంశాలపై అటు ప్రభుత్వం నుంచి గాని, ఎన్నికల కమిషన్ నుంచి గాని ఎలాంటి స్పందన లేకపోవడంతో దేశవ్యాప్తంగా విద్యార్థి యువజన ప్రజా సంఘాలు, ప్రతిపక్ష రాజకీయ పార్టీలు, ఇండియా అలయన్స్ పార్టీలు పెద్ద ఎత్తున పోరాటాన్ని కొనసాగిస్తున్నారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, సర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 1వ తేదీన అన్ని రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున ప్రజానీకాన్ని సమీకరించి లక్షలాది మందితో ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో ర్యాలీ నిర్వహించనున్నాం. ఆ ర్యాలీలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలతో సహా అన్ని రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరానున్నారు. దేశవ్యాప్తంగా ఓటు హక్కు కోసం పోరాటం జరుగుతున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి పార్టీలు స్థానిక సంస్థలు ఎన్నికల్లో అనేక అక్రమాలకు పాల్పడుతున్నాయి. ఏపీ తరహాలో భారతదేశంలో ఎక్కడా కూడా, ఎన్నడూ కూడా ఇంత అద్వానంగా ఎన్నికలు జరిగి ఉండవు. చాలాచోట్ల కనీసం నామినేషన్లు వెయ్యనీయకుండా చేశారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతలు పరిరక్షణకు కృషి చేయాల్సిన పోలీసు యంత్రాంగం అధికార పార్టీతో కుమ్మక్కై స్థానిక సంస్థలు ఎన్నికల్లో ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. ఎవరు నామినేషన్ వేయాలో, ఎవరు వేయకూడదో పోలీసులే చెబుతున్నారు. ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులకు ఆటంకాలు కల్పిస్తున్నారు. విత్ డ్రాల సమయంలో కూడా పోలీసులు అభ్యర్థులు ఇళ్ల దగ్గరకు వెళ్లి బెదిరిస్తున్నారు. గత నుండి ఎన్ని ఎన్నికలు జరిగినప్పటికీ ఇంత అద్వానంగా, అప్రజాస్వాముకంగా జరిగిన ఘటనలు లేవు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏదేమైనా సరే ఏకగ్రీవాలు చేయాలంటూ పోలీసులను ఉసిగొలిపి, అభ్యర్థులను బెదిరించి, దౌర్జన్యం చేసి, కేసులు పెడతామని చెప్పి విత్ డ్రా లు చేయిస్తున్నారు. ఇన్ని దురాగతాలు చేసిన చంద్రబాబు నాయుడు తిరిగి అరాచకాలకు, దురాగతాలకు అడ్డుకట్ట వేయాలని చెబుతున్నారు. ప్రతిపక్ష పార్టీని గొడ్డలి పార్టీ అని మాట్లాడుతున్నారు. కానీ చంద్రబాబు చేయిస్తున్న దురాగతాలకు ఏం సమాధానాలు చెప్తారని ప్రశ్నిస్తున్నాం. చంద్రబాబు నాయుడుకు అటు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, బిజెపి నేత మాధవ్ వంతపాడుతున్నారు. జనసేన బిజెపి లకు కొన్ని సీట్లు ఇచ్చి, పోలీసులతో బెదిరింపు చేసి, అధికారం పొందాలని ప్రయత్నిస్తున్నారు కాబట్టే చంద్రబాబునాయుడుని పవన్ కళ్యాణ్, మాధవలు సమర్థవంతుడని పొగుడుతుండడం అవివేకం. ఆంధ్ర రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి పాతరేస్తున్నారు. ఎక్కడా కూడా ప్రజాస్వామ్యతంగా ఎన్నికలు జరగకుండా చూస్తున్నారు. పోలింగ్ రోజు కూడా ప్రతిపక్ష పార్టీల వారిని హౌస్ అరెస్టులు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పోలీసులు అధికార పార్టీకి తాబేదారులుగా, జీతగాళ్లుగా పనిచేస్తున్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం. అధికార పార్టీ, పోలీసుల వైఖరిపై అందరూ కూడా ఐక్యంగా పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం. దేశంలో సర్ పేరుతో సీఈసీ జ్ఞానేష్ కుమార్ ఎలాగైతే ఓట్లు తొలగించేందుకు సిద్ధపడ్డారో,ఏపీలో రాష్ట్ర ఎన్నికల సంఘం అధికార పార్టీ సేవలో మునిగితేలుతోంది. ఎన్నికల కమిషన్ ఏపీలో సక్రమంగా పని చేసుకుంటే ఇన్ని బెదిరింపులు జరిగేవా అని ప్రశ్నిస్తున్నాం. అధికార పార్టీ, ఎన్నికల కమిషన్, పోలీసులు కుమ్మక్కై ఎన్నికలు ప్రజాస్వామ్యతంగా జరక్కుండా అడ్డుకుంటున్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఏపీలో స్థానిక సంస్థలు ఎన్నికల ప్రక్రియ జరుగుతోంది. రాష్ట్ర ఎన్నికల కమిషన్ పూర్తిగా ఫెయిల్ అయింది. చంద్రబాబు నాయుడుకు తన 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఈ ఎన్నికలు మాయని మచ్చ. మొగుణ్ణి కొట్టి మొగసాలకు ఎక్కిన సామెత సొంతంగా చంద్రబాబు వైఖరి కొనసాగుతోంది. బుర్రకథ కుల మాదిరిగా పవన్ కళ్యాణ్, పీవీ మాధవలు బాకా ఊదుతున్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల సందర్భంగా ఏపీలో అధికార పార్టీ వైఖరిని తీవ్రంగా తప్పుపడుతున్నాం.

## మచ్చా దత్త రెడ్డి సెంచరీ మిస్

-మొదటిపేజీ తరువాయి

ఎమర్జింగ్ ప్రీమియర్ లీగ్ పోటీలుజట్ల మధ్య గత 20 రోజులుగా హైదరాబాదులో పబ్లిక్ స్కూల్ నందు మ్యాచులు నిర్వహించడం జరుగుతున్నది ఇందులో అనంతపురం జిల్లాకు చెందిన మచ్చ దత్తారెడ్డి రాణించి ఆకట్టుకున్నారు మూడు నాలుగు రోజుల పోటీలు మ్యాచులు, 5 టీ20 క్రికెట్ పోటీలు ఆంధ్ర హైదరాబాద్ జట్లు మధ్య వచ్చే నెల 5 వరకు హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. ఆంధ్ర సీనియర్ ఏ జట్టు ఇప్పటికే జరిగిన రెండు మ్యాచ్లలో ఓడిపోయింది ఇది మూడవ మ్యాచ్ జరిగింది దీని తర్వాత కొన్ని రోజులు విరామం అనంతరం 20-20 క్రికెట్ మ్యాచ్లు సీనియర్స్ ఎమర్జింగ్ ప్రీమియర్ 20 20 టోర్నమెంట్ హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తుంది ఆంధ్ర సీనియర్ ఏ జట్టుని సీనియర్ సెలెక్షన్ కమిటీ చైర్మన్ ఆర్ వి సి హెచ్ ప్రసాద్ కిన్ను ఎలక్షన్ కమిటీ సభ్యులు ఈ పోటీలు అండర్23 పోటీలను పరిశీలించి ఆంధ్ర సీనియర్స్ అండర్ 23 జట్టులో మార్పులు చేశారు

## తుపాన్ బీభత్సం.. ఏడుగురి మృతి

-మొదటిపేజీ తరువాయి

315 మి.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. చెట్లు, కరెంటు స్తంభాలు వందల సంఖ్యలో కూలిపోయాయి. రోడ్లు, ఇళ్లు దెబ్బతిన్నాయి. తక్కువ ఎత్తులోని ప్రాంతాలు జలమయమయ్యాయి. చేతికొచ్చిన వరి పంట పూర్తిగా నీట మునిగింది. అతేవిధంగా ఉద్యానవన పంటలు కూడా పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాకినాడలో ఉప్పాడ బీచ్ రోడ్డు కొట్టుకుపోయింది. విద్యుత్ సరఫరా అంతరాయం కలిగింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. 290 తుపాను ఆశ్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి 84,396 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 30 వేలకు పైగా మత్స్యకార పడవలను తీరానికి తీసుకువచ్చారు. 15 ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను మోహరింపజేసి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లు, విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకున్నారు. విద్యుత్ పునరుద్ధరణకు దాదాపు 8 వేల మందిని సిద్ధంగా ఉంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. పలు జిల్లాల్లో ఈదురు గాలుల తీవ్రతకు పలు చోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగిపడి ఏడుగురు మృతి చెందారు. విశాఖపట్నం పాత గోశాల సమీపంలో విద్యుత్ స్తంభం కూలి మృహిళ మృతి చెందగా, విశాఖపట్నంలోని బాలాజీనగర్‌లో విద్యుత్ స్తంభం కూలి కె.మాదవి అనే మహిళ మృతి చెందారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో చెట్టు విరిగిపడి కిషోర్ అనే వ్యక్తి మృతి చెందగా అదే పట్టణంలోని బండాడవారి వీధిలో విద్యుత్ స్తంభం విరిగిపడి రాంబాబు మృతి చెందారు. కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలంలోని ప్రకాష్‌పురంలో వృద్ధురాలు, అదే జిల్లాలో గుడిసె కూలి వెంకాయమ్మ దుర్మరణం చెందారు. అనకాపల్లి జిల్లాలో విద్యుత్ వైర్లు తగిలి ఒక మహిళ మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు.

## ఎస్కేయూ ప్రాంగణ వృక్షజాలంపై పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 28** : శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలోని వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ముఖ్య అతిథిగా పాల్గొని, వృక్షశాస్త్ర విభాగం ప్రొఫెసర్ బి. రవి ప్రసాద్ రావు రచించిన ‘ఖీశ్రీశీఖ శీట ాఆఖుత్ష్మ్రుజూబతీఖుఎబ జఙఎ ఖఅస ాఖఖ ఝుఎజూబం’ పుస్తకాన్ని వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.వి.ఆర్. జ్యోతి కుమార్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్ డాక్టర్ ఇ. రమేష్ బాబు జిల్లా కలెక్టర్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ప్రొఫెసర్ బి. అనిత, రిజిస్ట్రార్ డాక్టర్ ఇ. రమేష్ బాబు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మునినారాయణప్ప, ప్రొఫెసర్ లక్ష్మయ్య, ప్రొఫెసర్ రవీంద్ర, ప్రొఫెసర్ ప్రభాకర్, ప్రజాసంబంధాల అధికారి (పీఆర్వో) డాక్టర్ బి. సత్యనారాయణ, డాక్టర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర ఉద్యానవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా వృక్షశాస్త్ర విద్యార్థులు, పరిశోధక విద్యార్థులు ఆయనకు స్వాగతం పలికారు. ఉద్యానవన సంచాలకులు ప్రొఫెసర్ బి. రవి ప్రసాద్ రావు ఉద్యానవనంలోని వివిధ సౌకర్యాలను, థీమ్ గార్డెన్ల ప్రత్యేకతలను కలెక్టర్‌కు వివరించారు. ఉద్యానవనంలో అభివృద్ధి చేసిన మియావాకి అటవీ నమూనాపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక ఆసక్తి కనబరిచారు. అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో ప్రతిపాదించిన మియావాకి అడవుల ఏర్పాటుకు సాంకేతిక మార్గదర్శకత్వం అందించాలని ప్రొఫెసర్ రవి ప్రసాద్ రావును కోరారు. స్థానిక అడవి మొక్కలు, ఔషధ మొక్కల పరిరక్షణ, జీవవైవిధ్య అభివృద్ధి వంటి అంశాలపై కూడా చర్చించారు. ఈ సందర్భంగా సెరికల్చర్ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ బి. సత్యనారాయణతో జిల్లా కలెక్టర్ మాట్లాడి, మల్బరీ సాగులో సేంద్రియ పద్ధతుల ప్రాధాన్యత, వాటి ద్వారా స్థిరమైన పట్టుపురుగుల పెంపకానికి కలిగే ప్రయోజనాల గురించి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించిన జిల్లా కలెక్టర్ వారి భవిష్యత్ లక్ష్యాలు, వృత్తి ప్రణాళికల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కేవలం ఉద్యోగాలపైనే ఆధారపడకుండా, స్వయం ఉపాధి అవకాశాలను గుర్తించి, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. ప్రాయోగిక నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ఈ పర్యటన విశ్వవిద్యాలయం, జిల్లా యంత్రాంగం మధ్య పర్యావరణ పరిరక్షణ, నగర హరితాభివృద్ధి, సుస్థిర వ్యవసాయం, విద్యార్థుల్లో స్వయం ఉపాధి నైపుణ్యాల పెంపునకు పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేయడానికి దోహదపడింది.

## మారుతీ నగర్ లో వై ఎస్ ఆర్ సీపీ ప్రచారం

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 28** ధర్మవరం మున్సిపల్ ఎన్నికలప్రచారంలొ భాగంగా ధర్మవరం పట్టణం41వ వార్డు(మారుతీనగర్)లొ ఓటర్లకు”వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ,”కేతిరెడ్డిగారి ఆశీస్సులతొ”ఎర్రగుంట్ల.భాగ్యలక్ష్మి గారి గుర్తు”ఫ్యాన్ గుర్తుకు”చైర్మన్ అభ్యర్థి-కాచర్ల ఆంజనేయులు గారి గుర్తు”ఫ్యాన్ గుర్తుకు”ఓటువేసి వేయించి అఖండ మెజార్టీతొ గెలిపించాలని “ప్రచారం చేసారు. ఈ కార్యక్రమం లో దేవరకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి ధర్మవరం అభివృద్ధి కోసం గతంలో ఎన్నో ప్రగతి పనులు చేయడం జరిగిందని అందువల్ల ఆయన పార్టీ కే ఓటు వేస్తామని వైసీపీ నాయకులు పేర్కొన్నారు

## టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం సుడిగాలి పర్యటన...

కాలువ భరత్ ....

**అంకుశం న్యూస్ రాయదుర్గం అక్టోబర్ 28** రాయదుర్గం పట్టణంలో బుధవారం 21 22 వార్డులలో తెలుగుదేశం అభ్యర్థులు చంద్రగిరి సంపత్ కుమారి కొలిమి మంజుల విజయం కోసం కాలువ శ్రీనివాసులు తనయుడు కాలువ భరత్ విస్తృత ప్రచారం చేపట్టారు.. రాయదుర్గం పట్టణ అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని చైర్మన్ అభ్యర్థి టెంకశాల హనుమంతుకు21.22 వార్డ్ మెంబర్లు సంపత్ కుమారి కొలిమి మంజులకు రెండు ఓట్లు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కాలవ భరత్ అభ్యర్థించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యదర్శి పసుపులేటి నాగరాజు సెంట్రల్ స్టోర్ చైర్మన్ పూజారి శివప్రసాద్ పట్టణ టిడిపి కార్యదర్శి కిరణ్ యాదవ్ మాజీ సర్పంచ్ మోహన్ రంగ వార్డ్ ఇంచార్జ్ తిరుమల రాయుడు బట్టి తిప్పేస్వామి కట్ల మిషన్ కరెన్న ఇబ్రహీం నాయకుల విజయ్ కుమార్ హరిజన విజయ్ కుమార్ తోపాటు మహిళలు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు..

## లింగదహాల్‌లో టీడీపీ అభ్యర్థి జీ. తిప్పేస్వామి ఇంటింటా ప్రచారం

**లింగదహాల్, అంకుశం న్యూస్ : అక్టోబర్ 28:** బొమ్మనహాల్ మండలం లింగదహాల్ గ్రామంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జీ. తిప్పేస్వామి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓటర్లను కలిసి, సైకిల్ గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో తనకు మద్దతు తెలిపి విజయం చేకూర్చాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారం ద్వారా గ్రామంలో ఓటర్లను నేరుగా కలిసి తనకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# నవంబర్ 1, 2వ తేదీల్లో కేంద్ర కరువు బృందం జిల్లా పర్యటన

- : ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకుని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలి

- : డిఆర్ఓ ఏ.మలోల..

**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 28 :** నవంబర్ 01, 02వ తేదీల్లో అనంతపురం జిల్లాలో కేంద్ర కరువు బృందం పర్యటించనుంది. కేంద్ర కరువు బృందం పర్యటన నేపథ్యంలో బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని డిఆర్ఓ ఛాంబర్ లో సంబంధిత శాఖల అధికారులతో కరువు బృందం పర్యటన ఏర్పాట్లపై డిఆర్ఓ ఏ.మలోల సమీక్ష నిర్వహించారు.

- ఈ సందర్భంగా డిఆర్ఓ ఏ.మలోల మాట్లాడుతూ నవంబర్ 1వ తేదీన కేంద్ర కరువు బృందం అనంతపురం జిల్లా కేంద్రానికి చేరుకుంటారని, 2వ తేదీన జిల్లాలో క్షేత్రస్థాయిలో కరువు పరిస్థితులను పరిశీలన చేస్తారని తెలిపారు. కేంద్ర కరువు బృందం పర్యటన కోసం మిల్ టు మినిట్ ప్రోగ్రాం సిద్ధం చేయాలని, క్షేత్రస్థాయి పరిశీలన కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. పోలీసు శాఖ సెక్యూరిటీ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాకు సంబంధించిన పూర్తి వివరాలను సిద్ధం చేయాలని సూచించారు. ఖరీఫ్ 2026-27లో కరువు పరిస్థితులు తెలిసేలా ఫోటో ప్రదర్శనను ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, ఆర్డబ్ల్యుఎస్, ఐసిడిఎస్, పోలీస్, తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కరువు బృందం పర్యటన కోసం ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కేంద్ర కరువు బృందం పర్యటన అత్యంత ముఖ్యమైనదని, ప్రత్యేక దృష్టి సారించి కరువు బృందం పర్యటనకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

- ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, వెంకట నారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి సాలు రెడ్డి, పశుసంవర్ధక శాఖ జెడి ప్రేమ్చంద్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ కె.శ్రీనివాసులు, హెచ్.ఎల్.సి ఎస్ఈ సుధాకర్ రావు, ఏపీఎంఐపీ ఏపీడి చంద్రశేఖర్, డ్వామా, ఐసిడిఎస్, సిరికల్చర్, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 18వ డివిజన్ బిజెపి కార్పొరేటర్ అభ్యర్థి తరపున కమలానగర్‌లో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్....

**అంకుశం న్యూస్, అనంతపురం, అక్టోబర్:28** అనంతపురం నగరంలోని 18వ డివిజన్ కమలానగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. కూటమి తరపున బీజేపీ కార్పొరేటర్ అభ్యర్థి రాజేష్ , మేయర్ అభ్యర్థి అజేష్ బాబు కి ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు. కూటమి అభ్యర్థుల విజయంతో అనంతపురం నగర అభివృద్ధికి సహకారం అందించాలని పిలుపునిచ్చారు. కమలానగర్‌లోని వ్యాపారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. వ్యాపారుల సమస్యల పరిష్కారానికి, వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు, వ్యాపారుల సహకారంతో నగరాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## అనంతపురం అభివృద్ధికి కూటమి అభ్యర్థులను గెలిపించాలి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

**అంకుశం న్యూస్,అనంతపురం,అక్టోబర్:28:** 5వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి.అనంతపురం నగరంలోని రామచంద్ర నగర్ 5వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు.కూటమి తరపున టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి కల్పన రాణి,బీజేపీ మేయర్ అభ్యర్థి అజేష్ బాబుకు మద్దతుగా ప్రజలను కలిసి ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ అనంతపురం నగర సమగ్ర అభివృద్ధికి కూటమి అభ్యర్థులకు తమ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని డివిజన్ ప్రజలకు పిలుపునిచ్చారు.నగర అభివృద్ధికి,ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## 29 న అనంతలో అండర్ 12 రూరల్ క్రికెట్ టాలెంట్ హంట్ రేపు రెండవ ఫేస్ క్రికెట్ సెలక్షన్స్ ప్రారంభం

సెలక్షన్ అయిన యువ క్రికెటర్లు చిన్నారులు పాల్గొనండి

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 28** అనంతపురం జిల్లాలోని సత్యసాయి జిల్లాలోని యువ క్రికెటర్లకు అనంతపురం పట్టణంలో =ఖ మైదానం నందు బాలుర యువ క్రికెట్ సెలక్షన్స్ అక్టోబర్ 29వ తారీఖున ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది బాలుర క్రికెట్ అండర్ 12 సెలక్షన్లు జరుగునులిఅని డైరెక్టర్ సాయి కృష్ణ తెలిపారు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ =ఖ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని ప్రతిభ ఉన్న గ్రామీణ క్రికెటర్లను గుర్తించే కార్యక్రమం తీసుకోవడం జరిగింది ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ పేరుతో జిల్లా వ్యాప్తంగా చిన్నారులు బాలుర క్రికెట్ సెలక్షన్లు నిర్వహించడం జరిగింది అందులో ప్రతిభ చూపిన యువ క్రికెటర్లను రెండవ పేస్ సెలక్షన్లకు ఎంపిక చేయడం జరిగింది వారం రోజులు పాటు నిర్వహించడం జరుగుతున్నది అందులో భాగంగా రేపు అనంతపురం జిల్లా, సత్యసాయి జిల్లా నుంచి ఎంపికైన అండర్ 12 క్రికెటర్లకు రెండవ పేస్ సెలక్షన్లు నిర్వహించడం జరుగుతుంది ఆర్డిటి క్రికెట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ మచ్చా రామలింగారెడ్డి పర్యవేక్షణలో జరుగుతుంది ఇందులో సెలక్షన్ కమిటీ సభ్యులు విజయరాజు యోగానంద యుగంధర్ ప్రవీణ్ ఆర్డిటికో ఆర్డినేటర్ గ్రాస్ రూట్ లెవెల్ ఆర్డిటి ప్రతినిధి తదితరులు పాల్గొని పర్యవేక్షించి ఎంపిక చేస్తారు అని డైరెక్టర్ సాయి కృష్ణ అన్నారు అనంతపురం జిల్లాలోని సత్య సాయి జిల్లాలోని మొత్తం 14 నియోజకవర్గాల్లో ఉన్న అండర్12 సంవత్సరాల లోపు ఎంపికైన యువ క్రికెటర్లు మాత్రమే ఈ ఎంపికలో పాల్గొనాలని ఆసక్తి గలవారు వైట్ డ్రెస్సు షూస్ యూనిఫామ్ తో తప్పకుండా రావాలి సొంత క్రికెట్ కిట్టు తో హాజరు కావలసి ఉంటుందిసాయి కృష్ణలి డైరెక్టర్=ఖ రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్పోర్ట్స్ డిపార్ట్మెంట్ తెలిపారు

## సిస్టర్ నివేదిత సామాజిక సేవ అందరికీ ఆదర్శం

ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల

ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనితా వాణి

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 28** ఈ సమాజానికి ఓ సందేశం సిస్టర్ నివేదిత ఆమె చేసిన సేవలు నర్స్ లకు ఆదర్శం అని ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎమ్. వనితా వాణి పేర్కొన్నారు బుధవారం సిస్టర్ నివేదిత జయంతి సందర్బంగా ఆమెకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది జూనియర్ కళాశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు. నేటి యువత సిస్టర్ నివేదిత ను ఆదర్శం గా తీసుకుని సామాజిక సేవలు చేయాలని వారు ఈ సందర్బంగా కోరారు. ఈ కార్యక్రమం లో కళాశాల కమిటీ తరుపున బండి వేణుగోపాల్, ప్రభాకర్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు

## గొట్లూరు గ్రామంలో శ్రీమతి పావగడ గీతమ్మ కు ఘనంగా నివాళులు!

అనాధ ఆశ్రమం లో అన్నదానం

**అంకుశం న్యూస్ ధర్మవరం అక్టోబర్ 28** ధర్మవరం మండలం గొట్లూరు అనాధ ఆశ్రమం లో బుధవారం జరిగిన సామాజిక సేవా కార్యక్రమం లో శ్రీ మతి పావగడ గీతమ్మ కు ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె వర్ధంతి సందర్బంగా కుటుంబ సభ్యులు వృద్దులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమం లో పావగడ శివశంకర్, మైత్రి,సాయి సింధు మనవడు హయాన్ గొట్లూరు నారాయణమ్మ భం భం బాబా హోటల్ యజమాని పార్వతి శంకర్, చలసాని శేషయ్య, చలసాని ప్రభాకర్,చలసాని నాగేంద్ర,గణేష్ శ్రీ నివాసులు వెంకట రాముడు పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌సీపీకి బోణీ.. గోవిందంపల్లి ఎంపీటీసీగా సీపీఐ అభ్యర్థి ఏకగ్రీవం!

బుక్కరాయసముద్రం

**అంకుశం న్యూస్ అక్టోబర్ 28** మండల పరిధిలోని గోవిందంపల్లి ఎంపీటీసీ స్థానంలో వైఎస్సార్‌సీపీ మద్దతుతో బరిలో నిలిచిన సీపీఐ అభ్యర్థి ఏకగ్రీవం అయ్యింది. దీంతో బీకేఎస్ మండలంలో సిపిఐ ఖాతాలో తొలి విజయం నమోదయింది.

ఈ పరిణామంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

## మైనార్టీల అభ్యున్నతే దేశం పార్టీ ధ్యేయం

ది అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షులు, ఏపిఎస్ఆర్‌టిసి జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, అనంతపురము ఎంపీ అంబకా లక్ష్మీనారాయణ, జిల్లా ఎన్నికల పరిశీలకులు ఏరాసు ప్రతాపరెడ్డి కెఎం షకీల్‌షఫీ

**అంకుశం న్యూస్ అనంతపురం అక్టోబర్ 28** అనంతపురము నగరంలో పార్టీ సీనియర్ నాయకులు కెఎం షకీల్ షఫీ గారు ఏర్పాటు చేసిన ముస్లిం మైనార్టీ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ముఖ్య అతిథులుగా అనంతపురము జిల్లా పార్టీ అధ్యక్షులు, ఏపిఎస్ఆర్‌టిసి జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు, మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, అనంతపురము ఎంపీ అంబకా లక్ష్మీనారాయణ, జిల్లా ఎన్నికల పరిశీలకులు ఏరాసు ప్రతాపరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ...భారత దేశ చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి నేటి వరకు ముస్లిం సమాజానికి మేలు చేకూరే కార్యక్రమాలు కేవలం ఒక్క తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో మాత్రమే నిర్వహించింది. తెలుగుదేశం పార్టీకి ముస్లిం సమాజంతో బలమైన బంధం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలోనూ ప్రస్తుతం ఏపీలో టీడీపీ పాలనలోనే ముస్లింలు ఎక్కువగా ప్రయోజనం పొందారు. భారతదేశంలోనే మొట్టమొదటి సారి ముస్లిం మైనారిటీల సంక్షేమం కోసం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. ఈ సంస్థ ద్వారా ముస్లింలకు ఆర్థిక సహాయం, రుణాలు అలాగే వ్యాపార అవకాశాలు అందించడమనేది తెలుగుదేశం ప్రభుత్వంలోనే జరిగింది.

## రీ సర్వే సమస్యలపై సమీక్ష నిర్వహించిన జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్..

**అంకుశం న్యూస్అనంతపురం, అక్టోబర్ 28 :** జిల్లాలో రీ సర్వేకు సంబంధించి కొనసాగుతున్న సమస్యలు, పెండింగ్‌లో ఉన్న అంశాల పరిష్కారంపై బుధవారం అనంతపురం నగరంలోని జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఏడీ సర్వే, ఎస్‌డీసీ, కేఆర్ఆర్‌సీ అధికారులు, సంబంధిత సెక్షన్ అధికారులతో రీ సర్వే పురోగతి, భూ రికార్డుల్లో ఉన్న లోపాలు, పరిష్కరించాల్సిన పెండింగ్ సమస్యలపై జాయింట్ కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా రీ సర్వేకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. భూ రికార్డుల ఖచ్చితత్వాన్ని నిర్ధారిస్తూ, రీ సర్వే ప్రక్రియను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## వైస్సార్సీపీ పార్టీకీ బిగ్ షాక్ సింగనమల నియోజకవర్గం లో టిడిపి లో ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీటీసీ అభ్యర్థులు...

**అంకుశం న్యూస్, శింగనమల, అక్టోబర్ : 28** శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలంలోని 4 ఎంపీటీసీలు స్థానాలు తెలుగుదేశం పార్టీకీ ఏకగ్రీవం. కీలక పాత్ర పోషించిన బుక్కరాయసముద్రం మండల టీడీపీ నాయకులు నూతనంగా ఎన్నికైన బుక్కరాయసముద్రం -3, బుక్కరాయసముద్రం-5, సిద్దరాంపురం, చెన్నంపల్లి ఎంపీటీసీలు ఎంపీడీవో కార్యాలయం నందు డిక్లరేషన్ ఫారాలు అందుకున్న సభ్యులు.ఈ కార్యక్రమంలో మాజీ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి కి, మాజీ జిల్లా అధికారప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు అశోక్ కుమార్ మండల టీడీపీ కన్వీనర్ లక్ష్మీనారాయణ, ఎస్. నారాయణస్వామి,చెదళ్ళ నారాయణస్వామి, రామచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి,సుధాకర్ రెడ్డి, ఓబులపతి, ఆదినారాయణ,రెడ్డిపల్లి నాయుడు,నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ వార్డుల్లో కూటమికి విశేష స్పందన.

ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు.

**అంకుశం న్యూస్ రాయదుర్గం రిపోర్టర్ అక్టోబర్ 28** మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు అత్యధిక మెజారిటీతో విజయం చేకూర్చాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ముస్లిం మైనార్టీ ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం రాయదుర్గం పట్టణంలోని మైనార్టీ వార్డుల్లో ఆయన కూటమి అభ్యర్థుల తరఫున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. 33వ వార్డులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జావిద్, 34వ వార్డులో జనసేన పార్టీ అభ్యర్థి భాష పోటీ చేస్తున్నారని తెలిపారు. వీరితో పాటు మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి టెంకసాల హనుమంతును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మైనార్టీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను కలుస్తున్నామని, ముస్లిం మైనారిటీ ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ముస్లిం మైనార్టీ సోదరులు, సోదరీమణులు ఇంత పెద్ద ఎత్తున మద్దతు ప్రకటిస్తుండటం సంతోషంగా ఉందన్నారు. తాము ఎక్కడికి వెళ్లినా కూటమికే ఓటు వేస్తామని, సంపూర్ణ మద్దతు ఇస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారని తెలిపారు. తమపై విశ్వాసం చూపుతున్న మైనార్టీలందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేద, నిరుపేద మైనార్టీ కుటుంబాలకు గొప్ప ప్రయోజనం చేకూరుతోందన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా అర్హులైన విద్యార్థుల తల్లులకు ఆర్థిక సాయం అందుతోందని, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకం కుటుంబాలకు ఆర్థికంగా ఊరటనిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా సామాజిక భద్రతా పింఛన్ల కింద అర్హులైన వృద్ధులకు నెలకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, నిర్దిష్ట దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మంచానికే పరిమితమైన వారికి అర్హతను బట్టి రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు అందించడం ద్వారా ఆయా కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజల్లో సానుకూలత కనిపిస్తోందని, మైనార్టీ వార్డుల్లోనూ కూటమి అభ్యర్థులకు ప్రజల మద్దతు పెరుగుతోందని చెప్పారు. ప్రచారంలో లభిస్తున్న స్పందనను బట్టి మైనార్టీ వార్డుల్లో కూటమి అభ్యర్థులు తప్పక ఘన విజయం సాధిస్తారనే నమ్మకం, విశ్వాసం కలుగుతోందన్నారు. తమకు మద్దతు ప్రకటిస్తున్న మైనార్టీ సోదరులు, సోదరీమణులందరికీ పేరుపేరునా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కరేగౌడ్ర మంజునాథ,చైర్మన్ అభ్యర్థి టంకశాల హనుమంతు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కడ్డీపుడి మహబూబ్ బాషా, షబ్బీర్, అబ్దుల్ గఫర్,తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాల్సిన బాధ్యత కలెక్టర్, ఎస్పీలదే...

### మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్

**అంకుశం న్యూస్,అనంతపురం, అక్టోబర్ : 28** అనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో కూటమి నేతలకు ఓటమి భయం పట్టుకుందని వైఎస్ఆర్సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిచినా రెండున్నరేళ్లలోనే ప్రజాప్రతినిధుల చేసిన అరాచకాలను ప్రజలు గుర్తించారని తెలిపారు. బుధవారం నగరంలోని 44, 42, 43, 40, 41 డివిజన్లలో వైసీపీ మేయర్ అభ్యర్థి రమేష్ గౌడ్, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాశ్ రెడ్డితో కలిసి ఆయా డివిజన్ల కార్పొరేటర్ అభ్యర్థులు నిహార్‌రెడ్డి, లోకనాథ్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, లీలావతి, హేమావతి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కూటమి పాలనా వైఫల్యాలను వివరించారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కూటమి పాలనపై ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, దీన్ని గ్రహించే అలజడి సృష్టించాలని కుయుక్తులు పన్నుతున్నారని తెలిపారు. అనంతపురం నగర పాలక సంస్థ మేయర్‌తో పాటు 62 డివిజన్లకు నవంబర్ 1వ తేదీన పోలింగ్ జరగనుందని, ఈ క్రమంలో వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఎలాగైనా గెలవాలన్న లక్ష్యంతో కూటమి నేతలు ముందుకు వెళ్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రమైన అనంతపురంలో రెండున్నరేళ్లుగా దోపిడీ రాజ్యం కొనసాగుతోందని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలపై ప్రతిపక్షంగా తాము పోరాటం చేస్తున్నామని గుర్తు చేశారు. నగరంలో అధికార పార్టీ నేతలు కబ్జాలకు తెగబడుతుంటే ప్రజలకు అండగా నిలబడ్డామని తెలిపారు. ప్రజలకు రక్షణగా ఉండాల్సిన ప్రజాప్రతినిధులు భక్షకులుగా మారిపోయారని విమర్శించారు. ఈ ఎన్నికల్లో ప్రజల తీర్పు వ్యతిరేకంగా వస్తుందని గ్రహించి వ్యవస్థలను చేతుల్లోకి తీసుకుంటున్నారని తెలిపారు. 2014 నుంచి 2019 వరకు.. 2024 నుంచి ఇప్పటి వరకు కేంద్రం, రాష్ట్రంలో ఎన్డీయే కూటమే అధికారంలో ఉందని.. ఈ సమయంలో వాళ్లు ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. కార్పొరేషన్ ఎన్నికల్లో రిగ్గింగ్ చేసి గెలవాలని మంత్రి సత్యకుమార్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. జిల్లా కేంద్రంలో ఇప్పటి వరకు ఎక్కడా శాంతి భద్రతల సమస్యలు రాలేదని. పోలింగ్ కూడా ప్రజాస్వామ్యబద్ధంగా జరిగేలా జిల్లా కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఏ అధికారి అయినా కూటమి నేతలకు కీలుబొమ్మలుగా మారితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఒక పార్టీకి అనుకూలంగా ఉంటామనే రీతిలో వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రకటిస్తున్న హామీలు, వాగ్దానాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. వైసీపీని గెలిపిస్తే ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో కేంద్రంతో తనకున్న పరిచయాలతో అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి విస్తరణ పనులను రూ.300 కోట్లతో శ్రీకారం చుట్టామని గుర్తు చేశారు. అందుకు అవసరమైన స్థలాలు సేకరించి నిర్మాణాలు కూడా చేపట్టామని తెలిపారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎందుకు ఆస్పత్రి విస్తరణ పనులు నిలిచిపోయాయో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ సమాధానం ఇవ్వాలన్నారు. ఈ పనులను అతీగతీలేకుండా వదిలేసి ఇప్పుడు అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ అంటే ప్రజలు నమ్మే పరిస్థితి లేదని తెలిపారు. రెండున్నరేళ్లుగా అనంతపురం ఎమ్మెల్యే దౌర్జన్యాలు చేస్తుంటే ప్రజలకు ఎందుకు అండగా ఉండలేకపోయారని ప్రశ్నించారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. మరోసారి మోసపోతే అనంతపురం నగరం అక్రమార్కుల చేతుల్లోకి వెళ్తుందని తెలిపారు. అనంతపురం నగర అభివృద్ధి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు. మేయర్ అభ్యర్థి రమేష్‌గౌడ్‌తో పాటు 62 డివిజన్లలో వైసీపీ, సీపీఐ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

## 4 ఎంపీటీసీలు స్థానాలు టీడీపీకి ఏకగ్రీవం..

### నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీలు డిక్లరేషన్ ఫారాలు అందుకున్న సభ్యులు

**బుక్కరాయసముద్రం అక్టోబర్ 28 అంకుశం న్యూస్** నాలుగు ఎంపీటీసీ స్థానాలను తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా కైవసం చేసుకుంది. అధికారుల నుంచి డిక్లరేషన్ పారా లను ఎంపీటీసీ సభ్యులు తీసుకున్నారు. నూతనంగా ఎన్నికైన ఎంపీటీసీ సభ్యులు ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి రామలింగారెడ్డి కి పర్వతనేని శ్రీధర్ బాబు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అశోక్ కుమార్ మండల టీడీపీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ నారాయణస్వామి చెదళ్ళ నారాయణస్వామి రామచంద్రారెడ్డి రామకృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి ఓబులపతి రెడ్డిపల్లి నాయుడు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే ఎలక్ట్రిక్ లోకో షెడ్‌లో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ....

**అంకుశం న్యూస్,గుంతకల్, అక్టోబర్ : 28** గుంతకల్ పట్టణంలోని రైల్వే ఎలక్ట్రిక్ లోకో షెడ్ (ఆర్ ఎల్ వై ఈఎల్ఎస్) వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెంగినేని వెంకటలక్ష్మి ని, ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని రైల్వే ఉద్యోగులను కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మాజీ శాసనసభ్యులు ఎన్. గాదిలింగప్ప కుమారుడు ఎన్. గాదిలింగేశ్వర బాబు (చిన్నబాబు) తో పాటు,44 వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి యం యం.రెహమాన్ అనంతపురం జిల్లా ఎ.డి.సి.సి. మాజీ చైర్మన్ పామిడి వీర, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల శివ, మైనారిటీ నాయకులు మౌలా ఇతర ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, ప్రజలు తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థి నెంగినేని వెంకటలక్ష్మి తో పాటు, వివిధ వార్డుల నుంచి పోటీ చేస్తున్న పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులందరినీ అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## శింగనమల నియోజకవర్గానికి చెందిన జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులకు బి.పామ్స్ అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ....

**అంకుశం న్యూస్,శింగనమల, అక్టోబర్ : 28** అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో శింగనమల నియోజకవర్గానికి చెందిన జడ్పిటిసి, ఎంపీటీసీ అభ్యర్థులకు ఆయా మండలాల ముఖ్య నాయకుల సమక్షంలో తెలుగుదేశం పార్టీ బి.ఫారాలను అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని నాయకులకు, అభ్యర్థులకు ఈ సందర్భంగా సూచించారు. పార్టీ శ్రేణులంతా ఐక్యంగా పనిచేస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కదిరి మున్సిపల్ 27వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కదిరి వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్.మక్బుల్

**అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:28 :** కదిరి మున్సిపల్ 27వ వార్డ్ లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని నవంబర్ 1 వ తేదీ జరుగు పోలింగ్ సందర్బంగా ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి చైర్మన్ అభ్యర్థిని,27వ వార్డు అభ్యర్థి జైనుల్లా ఫ్యాన్ గుర్తుకు ఓటుకు వేసి,వేయించి అఖండ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించిన కదిరి నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయ కర్త బియస్.మక్బుల్ మాజి ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాష,27 వ వార్డు అభ్యర్థి జైనుల్లా,28 వ వార్డు అభ్యర్థి జబివుల్లా,30 వ వార్డు అభ్యర్థి మొహిద్దీన్,24 వ వార్డు అభ్యర్థి మన్సూర్,26 వార్డు అభ్యర్థి క్రిష్టప్ప ఈ కార్యక్రమంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ప్రక్రియల్లో పారదర్శకతే సంస్థల అభివృద్ధికి పునాది ఏపీ కేంద్రీయ విశ్వవిద్యాలయం వీసీలి

**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ అక్టోబర్ 28** విధివిధానాల అమలులో న్యాయబద్ధత, సకాలంలో పనులు పూర్తి చేయడం, బాధ్యతాయుతంగా వ్యవహరించడం, నిజాయితీ, గౌరవం అనే ఐదు అంశాలను పాటించడం ద్వారా సంస్థల్లో పారదర్శకత పెరుగుతుందని, తద్వారా సంస్థలు అభివృద్ధి చెందుతాయని ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ సి. శీలా రెడ్డి అన్నారు. అనంతపురములోని జ్ఞానసీమలో అక్టోబర్ 26 నుంచి 31 వరకు నిర్వహిస్తున్న విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ -- 2026లో భాగంగా నేడు విశ్వవిద్యాలయ అధ్యాపకులు, బోధనేతర సిబ్బందిని ఉద్దేశించి ఆమె ప్రసంగించారు. సమగ్రతతో సమృద్ధి: సంస్థాగత దృక్పథం"లిలి అనే అంశంపై ఆమె తన అభిప్రాయాలను పంచుకున్నారు. సంస్థల నిర్వహణలో నిజాయితీ, నైతిక విలువల ప్రాధాన్యతను ప్రొఫెసర్ శీలా రెడ్డి వివరించారు. సంస్థల అభివృద్ధి సుస్థిరంగా కొనసాగాలంటే నిజాయితీ, నైతిక బాధ్యతలు పునాదిగా ఉండాలని పేర్కొన్నారు. నిర్ణయాలు తీసుకోవడం, పరిపాలన నిర్వహించడం, వృత్తిపరమైన విధులను నిర్వర్తించడం వంటి అన్ని అంశాల్లోనూ నైతిక సూత్రాలను పాటించాలని ఆమె ఉద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం అనంతపురము, విజిలెన్స్ అవేర్‌నెస్ వీక్ -- 2026 సందర్భంగా నిజాయితీ, పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక పాలనను ప్రోత్సహించేలా వరుస కార్యక్రమాలను నిర్వహిస్తోంది. అక్టోబర్ 26, సోమవారం నిజాయితీ ప్రతిజ్ఞతో ఈ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. నిజాయితీతో కూడిన సమాజ నిర్మాణానికి, అవినీతి రహిత సమాజ సాధనకు విశ్వవిద్యాలయ సమాజం తన నిబద్ధతను ఈ ప్రతిజ్ఞ ద్వారా పునరుద్ఘాటించింది. విశ్వవిద్యాలయ ఇన్‌ఛార్జ్ ఉపకులపతి నాయకత్వంలో, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్.బి. కివాడే సహకారంతో, మనోవిజ్ఞానశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, పార్ట్‌టైమ్ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ చెల్లి కావ్య ఈ వారోత్సవ కార్యక్రమాలను సమన్వయం చేస్తున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విశ్వవిద్యాలయం పారదర్శకత, జవాబుదారీతనం, నైతిక విలువలతో కూడిన సంస్థాగత విధానాల పట్ల తన నిబద్ధతను మరోసారి చాటుతోందన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

-- డాక్టర్ కళ్యాణ చక్రవర్తి

**పోరుమామిళ్ల, అక్టోబర్ 28(అంకుశం పత్రిక):** ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోరుమామిళ్ల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి సూచించారు. బుధవారం పట్టణంలో నిర్వహించిన ప్రైవేట్ డాక్టర్స్ అసోసియేషన్ సమావేశంలో డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అలాగే అన్ని ఆసుపత్రుల్లో నెలకొన్న వివిధ సమస్యల గురించి సమావేశంలో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్యులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు షెనాయ్, రాజేశ్వరి, బాలకృష్ణారెడ్డి, రమణారెడ్డి, జనార్దన్, మృదుల, సృజన, శశి వర్ధన్, కార్తీక్, జనార్ధన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవాలు సాధించిన ఎంపీటీసీలకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే పరిటాల సునీత.....

**అంకుశం న్యూస్,రాప్తాడు, అక్టోబర్:28** రాప్తాడు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల వేళ తెలుగుదేశం ఏకగ్రీవ విజయాల పరంపర కొనసాగుతోంది. నియోజకవర్గ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో ఎంపీటీసీ స్థానాలు ఏకగ్రీవం కావడంతో టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. ఏకగ్రీవంగా ఎన్నికైన వివిధ మండలాల ఎంపీటీసీలు ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయానికి వచ్చిన ఎంపీటీసీలను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. రామగిరి మండలం కుంటిమద్ది ఎంపీటీసీ మజ్జిగ సుకన్య, ఆత్మకూరు మండలం ముట్టాల ఎంపీటీసీ గీతారాణి, సింగంపల్లి ఎంపీటీసీ గోవింద్ నాయక్ లు ఎమ్మెల్యేని కలిసిన వారిలో ఉన్నారు. తమ ఏకగ్రీవ విజయానికి సహకరించినందుకు, తమపై నమ్మకం ఉంచినందుకు అభ్యర్థులు, నాయకులు ఎమ్మెల్యే సునీతకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తల ఏకగ్రీవంగా ఎన్నికైన మజ్జిగ సుకన్య, గీతారాణి, మరియు గోవింద్ నాయక్‌లను శాలువాలు వేసి ఘనంగా సత్కరించారు. నియోజకవర్గంలో ఇప్పటికే 24కు పైగా ఎంపీటీసీ స్థానాలను ఏకగ్రీవం చేసుకోవడం కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఎన్నికల్లో ఏకగ్రీవంగా గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం ప్రజల అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ పారదర్శక పాలన అందించే విధంగా చూడాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

## కదిరి మున్సిపాలిటీ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు

**అంకుశం న్యూస్,కదిరి,అక్టోబర్:28:** కదిరి పట్టణం మునిసిపల్ ఎన్నికలో భాగంగా జనసేన పార్టీ గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థులు కదిరి పుర ప్రజలు తమ అమూల్యమైన ఓటును గాజు గ్లాస్ గుర్తుకు వేసి వేయించి గెలిపించాలని కదిరి పట్టణ అభివృద్ధి కోసం జనసేన పార్టీ తరపున పోటీ చేస్తున్న మమ్మల్ని మీ సొంత కుటుంబ సభ్యులుగా భావించి గెలిపించాలని కోరుతూ 7వ వార్డ్ ,37వ వార్డ్ ,40వ వార్డ్,43వ వార్డ్ పరిధిలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన అభ్యర్థులు.